వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
ఆదివారం 05 ఏప్రిల్ 2026



### గాలి మరలు ఫ్యాన్లు నిర్మించబోయే

# ప్రాంతాన్ని పరిశీలించిన జెసి



**ముద్దనూరు,ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొందలకుంట, చింతకుంట మంగపట్నం, కొలవలి, పెద్ద దుద్యాల, ఉప్పలూరు గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ భూములలో విండ్ మైల్స్, ఏ ఎం పి యు ఎస్, సంస్థల వారు నిర్మించబోయే గాలి మరల ఫ్యాన్ల కు సంబంధించిన ప్రభుత్వ భూమిని శనివారం నాడు కడప జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డిఓ శిరీష, ముద్దనూరు తాసిల్దార్ ఎండి అలీ ఖాన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### రావణ బ్రహ్మ వాహన సేవలో రామలింగేశ్వర స్వామి

**ప్రొద్దుటూరు అర్బన్ , ఏప్రిల్ 4, ప్రభాతవార్త**



స్థానిక రామేశ్వరంలో వున్న రాజరాజేశ్వరీ దేవి సమేత రామ లింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం రోజు రావణబ్రహ్మ వాహన సేవ నిర్వ హించారు. రాత్రి 7 గంటల నుం డి కుంకుమార్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదు పరి భక్తులకు ప్రసాదం వితరణ మరియు కళ్యాణ ముత్యాల తలంబ్రాలు పంపిణీ చేశారు. అ నంతరం రాత్రి 9 గంటల నుంచి రామేశ్వరం పురవీధుల్లో గ్రామో త్సవము నిర్వహించారు. కార్యక్ర మములో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వేదమంత్రాల నడుమ కోదండరాముని చక్రస్నానం

**ఒంటిమిట్ట ఏప్రిల్.04.ప్రభాతవార్త**

ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భా గంగా చివరి రోజైన 9వ రోజు శనివారం ఉదయం టీటీడీ పర్యవేక్షణలో అంగ రంగ వైభవంగా అర్చకులు పుష్కరిణి వద్ద శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూ ర్తులకు తిరుచిలోని సుదర్శన చక్రతాల్వార్ చక్రస్నానం నిర్వహించారు. ముం దుగా ఆలయ పర్యవేక్షకులు పుష్కరిణి గోపురాన్ని రకరకాల పుష్పాలతో తీర్చి దిద్దారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను, సుదర్శన చక్రతాల్వార్లను మంగళ వాయిద్యాలతో పుష్కరిణి వద్దకు తీసుకెళ్లారు. అత్యంత వేడుకగా స్వామి వారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెర, పసుపు, కుంకుమ సుగంధ ద్రవ్యా లతో పూలాభిషేకం నిర్వహించారు .శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను సుదర్శన చక్రతల్వార్ను వివిధ రకాల వస్త్రాలతో పుష్పాలతో నేత్రపర్వంగా తీర్చిదిద్దారు. జగదభి రాముని తిరుమంజన చక్రస్నానికి విశేషంగా తరలి వచ్చిన భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవంగా ఆలయం లోకి తీసుకెళ్లారు. వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ జగదభి రా ముని చక్ర స్నానం అత్యంత భక్తిశ్రద్ధలతో కమనీయంగా నిర్వహించడం జరి గింది. ఈ వేడుకలో ఆలయ డిప్యూటీవో ప్రశాంతి, ఇన్స్పెక్టర్ నవీన్, హను మంతయ్య తదితరులు పాల్గొన్నారు.









### సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై

# అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



**బద్వేలు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

వైఎస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని పలుగురాళ్లపల్లి, పాపిరెడ్డి పల్లె రెవెన్యూ గ్రామాల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. శని వారం జాయింట్ కలెక్టర్ నిధి మీనా బద్వేల్ ఆర్డీఓ ఏ. చంద్రమోహన్‌తో కలిసి సుమారు 176 ఎకరాల భూమిని పరిశీలించారు. సోలార్ ప్లాంట్ నిర్మాణానికి అనుకూలతపై అధ్యయనం చేసి, ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్తీక్, రెవెన్యూ మరియు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో అక్రమాలపై ఎమ్మెల్సీ ఆగ్రహం

### పులివెందుల కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు... నాణ్యతపై తీవ్ర అసంతృప్తి



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



గుడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల ,ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**

పులివెందుల పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శనివారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఇస్లామపురం 1, 2 కేంద్రాలతో పాటు జెండా మాను వీధిలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఆయన, అక్కడ అందుతున్న సేవలపై సమగ్రంగా ఆరా తీశారు. కేంద్రాలకు హాజరవు తున్న పిల్లల సంఖ్యకు హాజరు పట్టికలో నమోదైన వి వరాలు సరిపోతున్నాయా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించా రు. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం గురించి లబ్ధిదా రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేంద్రాల్లో నిల్వ ఉంచిన కోడిగుడ్లను పరిశీలించిన ఎమ్మెల్సీ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు తగ్గకుండా చిన్న పరిమాణం లో ఉన్నట్లు గమనించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చిన్నారులు, గర్భిణీలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించ బోమని అధికారు లను హెచ్చరించారు. కొన్ని కేంద్రాల్లో పారిశుధ్యం లోపిం చడం, ని ల్వ సరుకుల నాణ్యత సరిగా లేకపోవడం పై సిబ్బందిని ప్రశ్నిం చారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పేద ప్రజల పిల్లలకు ప్రధాన ఆసరాగా ఉండాలని, కానీ ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే పౌష్టికాహార పథకం అమలు లోపాలు స్పష్టంగా కనిపిస్తు న్నాయని పేర్కొన్నారు. చిన్న పరిమాణంలోని కోడిగుడ్ల సరఫరాపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరపా లని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగూట్ల రాఘ వరెడ్డి, తాళ్ళపల్లి వెంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, శ్రీనివా సులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల నియామకం

**సిద్ధవటం ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం పరిధిలోని 18 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది సర్పంచుల పదవీకాలం గురువారంతో పూర్తి కావడంతో ప్రతి పంచాయతీకి మండలంలోని గజిటెడ్ అధికారుల ను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ నియమించారు మాధవరం 1 సిద్ధవ టం పంచాయతీలకు ఎంపీడీవో పెద్దపల్లి టకోలి పంచాయతీలకు తా సిల్దార్ మాచుపల్లి బొగ్గుడివారిపల్లి పికొత్తపల్లి పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవోనీ ఉప్పరపల్లి జ్యోతి వెంకటాయపల్లి పంచాయతీలకు డిప్యూ టీ ఎంపీడీవో జీఎస్ డబ్ల్యూఎస్ జంగాలపల్లి సాకరాజుపల్లి పంచాయ తీలకు ఎంఈఓ 1 మాధవరం 123 వార్డ్ కడపయపల్లి పంచాయతీల కు ఎంఈఓ 2 మూలపల్లి ఎస్ రాజంపేట పంచాయతీలకు అగ్రికల్చర్ ఆఫీసర్ నేకనాపురం లింగంపల్లి పంచాయతీలకు పశువైద్య అధికారి ని యమించారు ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మీ రు బాధ్యతలు చేపట్టి ఆ గ్రామ పంచాయితీలకు సంబంధించిన వివిధ రకాల అభివృద్ధి పనులు అలాగే పారిశుద్ధ్య మంచినీటి సరఫరా తదితర పనులకు పర్యవేక్షించవలసి ఉంటుంది.

### పశ్చిమ ఆసియా యుద్ధంతో

# తగ్గుతున్న పసుపు ధర

**దువ్వూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**

మండల పరిధిలో సుమారు 600 ఎకరాల్లో పసుపు పంటను సాగు చేశారు. ప్రస్తుతం పసుపు పంటను పొలాల్లో నుండి తీసి ఉడకబెట్టి అనంతరం ఎండలో ఎండబెట్టి తయారు చేస్తున్నారు. ఈ సమయంలో పశ్చిమ ఆసియాలో అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో ఆ ప్రభావం పసుపు పంట ధరపై స్పష్టం గా కనబడుతోంది. యుద్ధం ప్రారంభం కాకమునుపు క్వింటాల్ 14 వేల రూపాయలు పలికిన ధర ప్రస్తుతం 10 నుండి 11 వేల రూపాయల మధ్య ఉందని పసుపు రైతులు వాపోతున్నారు. ప్రతిరోజు క్వింటాలకు 200 నుండి 300 రూపాయల వరకు తగ్గుతుందని ఆందోళన చెం దుతున్నారు. అలాగే పచ్చి పసుపు ధర కూడా పుట్టి 6వేలు ఉన్న ధర 5 వేలకు వచ్చిందని యుద్ధ ప్రభావం స్పష్టంగా పసుపు ధర పై కనబ డుతొందన్నారు. ఎంతో వ్యయ ప్రయాసాలు ఓర్చి 10 నెలలు పసుపు పంటను సాగు చేస్తే ప్రస్తుతం అనుకోని యుద్ధంతో పసుపు రైతుల పాలిట గుదిబండగా తయారైందని చెప్పవచ్చు. యుద్ధం ఇలాగే కొనసా గితే మరికొన్ని రోజులు కూడా పసుపు ధర పతనమయ్యే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. తెలంగాణలోని నిజామాబాద్ మార్కెట్లో కూడా పసుపు ధరలు అంతంత మాత్రమే ఉన్నాయి అని రైతులు వాపో తున్నారు. ఈ ప్రాంతపు రైతులు పసుపు పంటను ఎక్కువగా కడప మార్కెట్ యార్డుకు తీసుకొని వెళ్లి విక్రయిస్తూ ఉంటారు. అక్కడ ధర తగ్గడంతో విక్రయించలేక నిల్వ ఉంచి వస్తున్నారు. ఏది ఏమైనా పశ్చిమ ఆసియా యుద్ధం పసుపు పంట ధరపై స్పష్టంగా కనబడుతుంది.



### అగస్తీశ్వరాలయ బ్రహ్మోత్సవాల

# కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వరద



బ్రహ్మోత్సవాల కరపత్రాలు, పుస్తకాలతో ఎమ్మెల్యే, శివాలయం ఈఓ, చైర్మన్, తదితరులు

**ప్రొద్దుటూరు అర్బన్,ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 23 వ తేదీ గురువారం నుండి 12 రోజుల పాటు జరుగుతున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల పుస్తకాలను కరపత్రాలను శనివారం ప్రొ ద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలకమం డలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ చైర్మన్ ఆలయ మర్యాదలతో బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. మరియు ఆలయ అభివృద్ధి, బ్రహ్మోత్సవాలు, బ్ర హ్మోత్సవాలలో జరుగు పూజలు, రథోత్సవం, పలు వివిధ విశేష కార్యక్రమముల గురించి పూర్వం ఆల యంలో జరిగిన అవినీతికి సంబంధించి సోమవారం జరుగు విచారణ గురించి పాలక మండలి సమావే శంలో చర్చించుకొని శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డికి వివరించారు. అందులకు ఆలయ అభి వృద్ధికి ఆలయానికి సంబంధించి ఎటువంటి మంచి పనులకు ఎల్లవేళలా తన సహాయ సహకారములు అందిస్తానని శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు.

# అచ్చవెల్లి పాఠశాలల్లో అమరావతి చట్టబద్ధతపై ఘన సంబరాలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు



**పులివెందుల,ఏప్రిల్ 4, ప్రభాత వార్త :**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల ఆమోదంతో చట్టబద్ధత లభించిన సందర్భంగా అచ్చవెల్లి గ్రామంలో ని జడ్.పి.హెచ్.ఎస్ మరియు ఎం.పి.పి.ఎస్ పాఠశాలల్లో శని వారం సంబరాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పూలతో అందమైన రంగవల్లులు వేయడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఉ పాధ్యాయుడు అంగడి నాగేంద్ర సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్య క్రమం ఎన్. వెంకటనాయుడు, సి. రాజశేఖర్ రెడ్డి, కె. మధు సూ దన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు మాట్లా డుతూ, దేశ రాజధాని వేదికగా ఆంధ్రుల చిరకాల స్వప్నమైన అమరావతికి లోక్‌సభ, రాజ్యసభల్లో చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర, మధుసూదన్ రెడ్డి మాట్లాడు తూ, అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వేలాది ఉద్యోగ అవకాశాలు, రి యల్ ఎస్టేట్ రంగంలో వృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ వంటి ప్రయోజ నాలు కలుగుతాయని వివరించారు. ఇది అంతర్జా తీయ నగరంగా రూపుదిద్దు కుని రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలి పారు. ఇక సూర్యుడు నాయక్, నాగరాజు నాయక్ మాట్లాడుతూ, కృష్ణా నది తీరంలో పర్యావరణహితంగా అభివృద్ధి చేయడం వల్ల పర్యాటక రంగానికి ఊతం లభిస్తుందని, రాష్ట్ర నడిబొడ్డున రాజ ధాని ఉండడం వల్ల పరిపాలనా సేవలు వేగంగా అందుతా యని పేర్కొన్నారు. తదుపరి విద్యార్థులకు స్వీట్లు, మిక్చర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, వళ్ళిసాహెబ్, జార్జ్, బాల య్య, శ్రీనివాసులు తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్



**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ఏఎస్పీ విభుకృష్ణ పర్యవేక్షణలో శనివారం సాయంత్రం ప్రొద్దుటూరు పట్టణంలోని రాజీవ్ సర్కిల్ వద్ద ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ ఎం.రాజగోపాల్ ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు. యూనిఫాం తప్పనిసరిగా ధరించి ఆటో నడపా లన్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండా లన్నారు. డ్రైవరు సీటు పక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. మో టారు వాహనాల చట్ట నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆటోలను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్ర మే పార్కింగ్ చేయాలి. మద్యం సేవించి ఆటోలు నడపరాదు. ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకునే క్రమంలో రోడ్డు పక్కగా ఆటో నిలిపి ఎక్కించుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి : ప్రసన్నకుమారి పిలుపు

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**




నేటి సమాజంలో ప్రతి రోజు ఎక్కడో ఒక చోట సైబర్ నేరాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని దీనిపై అవగాహన పెంపొందించుకో వాలని స్థానిక రెవెన్యూ శాఖాధికారిణి ప్రసన్నకుమారి పిలుపునిచ్చా రు. హెల్త్‌ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యం లో శనివారం కల్లూరు గ్రామంలో భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సహకారంతో నిర్వహించిన డిపాజిటర్ల ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ ప్రోగ్రా మంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకొని అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు అడిగే ఓటీపీలకు సమాధానం ఇవ్వరాదని అనవసరమైన లింకుల మీద క్లిక్ చేయరాదని ఆమె హెచ్చరించారు. స్థానిక సచివాలయ అధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదం డ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల కు ఆధారం ఏటీఎం కార్డు నెంబర్లు చెప్పకూడదని సూచించారు. కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు అడ్డుకట్ట 1930 టోల్‌ఫ్రీకి తెలపాలన్నారు. సైబర్ నేరాల పట్ల తమతో పాటు తమ చుట్టుపక్కల వారికి చైతన్యం కల్పించాలని ఆయనసూచించారు. ప్రోగ్రాం కోఆర్డినేర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క లావాదేవీలు విధులు విధానాలపై సంపూర్ణంగా ప్రజలకు అవగాహన కల్పించారు. బ్రోచర్లు, కరపత్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అవగాహన పెంపొం దించుకోవాన్నారు. ఈ సందర్భంగా రాటా కళాబృందం వారు పాటల ద్వారా ఇంద్రజాలం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కా ర్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రత కాపాడాలి

### బీఆర్ నాయుడును తొలగించాలని వైసీపీ డిమాండ్



**బద్వేల్ అర్బన్ ,ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం గౌరవాన్ని కాపాడాలని, టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడును వెంటనే పదవి నుండి తొలగించాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ, తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్నవారు అనుచిత వ్యాఖ్యలు, చర్యలతో ఆలయ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించకపోవడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. తక్షణమే చర్యలు తీసుకుని బీఆర్ నాయుడును చైర్మన్ పదవి నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంనకు విశేష స్పందన



తొండూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

కడప జిల్లా తొండూరు మండలం గవర్నమెంట్ హాస్పిటల్ లో విద్యాసాగర్ ఆర్థరైటిస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 పైగా రోగులు వచ్చారు డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి నేతృత్వంలోని డాక్టర్ల బృందం ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేశారు. ఎముకలు కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారిలో అవసరమైన వారికి ఎక్స్ రే కూడా చేశారు మోకాళ్ళ సమస్యలపై అవగాహన కలిగించి అవసరమైన వారికి ఆధునిక రోబోటిక్ మోకాళ్ళ కీళ్ల మార్పిడి గురించి చెప్పారు కీళ్లు అరుగుదల కాకుండా ఉండడానికి తీసుకోవలసిన మెలకువలు గురించి వివరించారు రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా ఆధునిక రోబోటిక్ విధానంలో సుమారు 600 పైగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు పదహారేళ్లకు సుమారు 8 వేలకు పైగా మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు మా హాస్పిటల్ లో విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్సల తో పాటు తుంటికీలు మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా మా హాస్పిటల్ నందు నిర్వహిస్తున్నామని చెప్పారు.

## ఖాళీ స్టాళ్లకు దరఖాస్తులు ఆహ్వానం



పులివెందుల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :

పులివెందులలోని శిల్పారామం అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకోబడి నట్లు పరిపాలనాధికారి టి.విశ్వనాథరెడ్డి తెలిపారు. స్థానిక శిల్పారామం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిల్పారామంలో ఖాళీగా ఉన్న స్టాళ్లను సాంప్రదాయ హస్తకళలు, చేనేత వస్త్రాల విక్రయానికి కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అదేవిధంగా ఆట వస్తువులు మరియు ఇతర ప్రదర్శనల (ఎగ్జిబిషన్) నిర్వహణకు ప్రభుత్వం ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఇదే సందర్భంలో శిల్పారామంలో లీజు ప్రాతిపదికన ఫుడ్ కోర్ట్ మరియు పార్కింగ్ నిర్వహణ సేవల కోసం అర్హత కలిగిన ఏజెన్సీల నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు మరియు సంస్థలు మరిన్ని వివరాల కోసం 888665 2010 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ ప్రారంభించిన సీఐ



ముద్దనూరు,ఏప్రిల్ 04, ప్రభాతవార్త:

పట్టణంలో శనివారం రన్ ఫర్ జీసస్ ర్యాలీ స్థానిక సీఐ నగేష్ బాబు, పాస్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా వినూత్న పద్ధతిలో జెండా ఊపి ప్రారంభించారు రన్ ఫర్ జీసస్ ర్యాలీ పాత బస్టాండ్ పూలంగాల దగ్గర నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఏసుక్రీస్తు సందేశాలను నినాదాలతో ప్లాకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీజీ, సిఎస్ఐ, హెబ్రోన్, మన్న తదితర చర్చిలకు చెందిన పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కోచింగ్ సెంటర్ల పేరిట యువత దోపిడీ

### వెంటనే చర్యలు తీసుకోవాలి: ఎం. అంకన్న

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

జిల్లాలో కోచింగ్ సెంటర్ల పేరుతో జరుగుతున్న అక్రమాలపై పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది కోచింగ్ సెంటర్లు భారీ ఫీజులు వసూలు చేస్తూ రసీదులు ఇవ్వకపోవడం, తప్పుడు హామీలు ఇచ్చి విద్యార్థులు, నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ ఫలితాలను చూపిస్తూ విద్యార్థులను ఆకర్షించడం, అర్హతలేని బోధకులతో తరగతులు నిర్వహించడం వంటి చర్యలు విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయన్నారు. అదేవిధంగా, కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతోందన్నారు. ఇటీవల కడప నగరంలోని ఒక ప్రముఖ కోచింగ్ సెంటర్‌కు సంబంధించిన లైంగిక వేధింపుల ఆరోపణలు పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మార్చాయని ఆయన తెలిపారు. విద్యార్థినీలు, మహిళలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ఘటనలు జరగడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ విభాగం సహా సంబంధిత శాఖలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమాలకు పాల్పడుతున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన కోచింగ్ సెంటర్లపై లైసెన్స్ రద్దు, జరిమానాలు, కేసులు నమోదు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తేనే యువత దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని ఎం. అంకన్న స్పష్టం చేశారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం



గోపవరం. ఏప్రిల్ 4. ప్రభాతవార్త.

గోపవరం మండలం మరియు అట్లూరు మండలాల ప్రశిక్షణ లో ముఖ్య అతిథిగా వచ్చిన పుప్పాల శ్రీనాథ రెడ్డి భారతీయ జనతా పార్టీ చరిత్ర, పార్టీ అంత్యోదయం గురించి తెలియజేయడం జరిగింది అలాగే ఓబులేసు సీనియర్ నాయకులు సోషియల్ మీడియా మరియు మన ఊరు మన జెండా కార్యక్రమం గురించి తెలియ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, ఎన్ వి సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి,యువ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ పవన్ కుమార్, భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు కటారు కిరణ్ కుమారి, సంజీవ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, గురు శేఖర్, రామకృష్ణా రెడ్డి, కుప్పాల నరసింహులు, బిజీ వేముల భాస్కర్ రెడ్డి.సుధాకర్ రెడ్డి,వనం నరసింహులు, వెంకటేష్ రెడ్డి, తిరుపాల్, శివ ప్రసాద్ మరియు అట్లూరు మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలుతో కలిసి పాల్గొనడం జరిగింది.

## టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడును తొలగించాలని ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త



ఎంతో పవిత్రమైన శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బిఆర్ నాయుడుకు అర్హత లేదని తొలగించాలని వెంకటేశ్వర స్వామిని కోరుకుంటూ స్థానిక బొల్లవరంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని అపవిత్రం చేసిన బిఆర్ నాయుడు చైర్మన్గా అనర్హుడని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేందుకు సహకరించారని అందుకు బిఆర్ నాయుడుకు ప్రభుత్వం టిటిడి చైర్మన్‌గా నియమించింది అన్నారు. అని భారతీయుల విశ్వాసం ఎంతో పవిత్రత కలిగిన టిటిడి దేవస్థానంలో బిఆర్ నాయుడు ఎంతో పవిత్రంగా సేవ చేయాల్సింది పోయి అశ్లీల కార్యకలాపాలకు పాల్పడి అపవిత్రం చేశారని విమర్శించారు. పైగా ఎలాంటి అశ్లీల కార్యకలాపాలు తాను చేయలేదని బుఖాయించడం ఏంటని ప్రశ్నించారు. బిఆర్ నాయుడును చైర్మన్గా నియమించిన కూటమి ప్రభుత్వమైనా తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కేవలం తన రాజకీయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వామివారి పట్ల చిత్తశుద్ధి లేకనే ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణమే టిటిడి చైర్మన్గా బీర్ నాయుడును తొలగించాలని, తొలగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంచి బుద్ధిని కలిగించాలని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జమ్మలమడుగు నియోజకవర్గ పరిశీలకులు పోరెడ్డి నరసింహారెడ్డి మాజీ కౌన్సిలర్లు మహిళా నేతలు వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సంబరాలు

కలసపాడు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

మండలంలోని కరణం వారి పల్లెలో ఉన్న మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధాని గా అమరావతి ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ద్వారా చట్టం రూపొందించడం జరిగిందని ఈ విజయం సాధనకు ముఖ్య కార్యసాధకులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ధన్యవాదములు తెలుపుతూ శనివారం పాఠశాల యందు కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు గానుగ పెంట రమణ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



## వేంపల్లి తహాశీల్దార్‌గా పి. మోహన్ కృష్ణ

వేంపల్లె: ఏప్రిల్ 04 ప్రభాతవార్త

మండల తహాశీల్దార్‌గా పి. మోహన్ కృష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నందలూరులో డిప్యూటీ తహాశీల్దార్‌గా పని చేస్తూ పదోన్నతిపై వేంపల్లె తహాశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహాశీల్దార్ హరినాద్ రెడ్డి రాజుపాలెం తహాశీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహాశీల్దార్ మోహన్ కృష్ణ మాట్లాడుతూ, మండలంలో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా భూముల వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్స్, రికార్డుల సవరణ వంటి అంశాల్లో పారదర్శకతతో పని చేస్తానన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చని, వాటిని సమయానికి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తానని చెప్పారు. రెడ్డయ్య మిలిటరీతో పాటు టీడీపీ నాయకులు,రెవిన్యూ సిబ్బంది అయనను ఘనంగా స్వాగతం పలికారు.

## నందలూరులో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవాలు

నందలూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

నందలూరు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీకి చెందిన కుమ్మరపల్లి, గొల్లపల్లి, అరవపల్లె, తోటపాలెం గ్రామాలలో శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలలో రాజంపేట జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు, నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ పాల్గొన్నారు. అరవపల్లె, తోటపాలెం గ్రామాలలో జరిగిన గ్రామోత్సవాలకు వారు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో తోట శివశంకర్, సూరి తదితర గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## నారాయణ పాఠశాలలో ఘనంగా 14 వ వార్షికోత్సవం







బద్వేల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

స్థానిక తెలుగుగంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ పాఠశాల యందు 14 వ వార్షికోత్సవ వేడుకలు ANNUAL DAY ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ పాఠశాల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, బద్వేల్ ఆర్డీవో ఎ. చంద్రమోహన్, బద్వేల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, నారాయణ పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ లో నారాయణ పాఠశాల స్థాపించి 14 సంవత్సరాలు పూర్తయినవని ఎందరో విద్యార్థులు అత్యున్నతమైన స్థాయిలో ఉన్నారని తెలిపారు. క్రమశిక్షణ వల్ల విద్యార్థులకు సమాజంలో మంచి గుర్తింపు మరియు గౌరవం లభిస్తాయని తెలిపారు. ఆర్డీవో చంద్రమోహన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ అత్యంత కీలకమైనందని ఇది సమయపాలన నియమాలు పాటించడం ఏకాగ్రత, బాధ్యతయుత మైన ప్రవర్తన కలిగి ఉంటే జీవితంలో దేనినైనా సాధించవచ్చు అని తెలిపారు. బద్వేల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ లేని జీవితం గమ్యం లేని ప్రయాణం వంటిదని చిన్నప్పటినుండి విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించుకోవాలని తెలిపారు. పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు ప్రసంగిస్తూ పాఠశాల విద్య నుండే ఉన్నత భవిష్యత్తుకు అవసరమైన మార్గదర్శకత్వం మరియు నైతిక విలువలను కలిగి ఉండడం నేటి పోటీ ప్రపంచంలో అవసరమైన సామర్థ్యాలను కలిగి ఉండాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ క్రమశిక్షణ గల విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెడతారని దీనివల్ల విద్యాపరంగా వ్యక్తిగతంగా రాణిస్తారని సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. అనంతరం అతిథులను పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్ శర్మ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శాలువాలు కప్పి గౌరవించారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు గౌరవ అతిథులు సర్టిఫికెట్ మరియు మెడల్ ఇచ్చి ప్రశంసించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమము విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్ శర్మ ధన్యవాదాలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి, బద్వేల్ ఆర్డిఒ చంద్రమోహన్, బద్వేల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, నారాయణ పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్ శర్మ, అకాడమిక్ డీన్ నరసింహ, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి, పావని, రాజేశ్వరి, భారతి, ఏవో శ్రీనివాసులు, సాఫ్ట్ స్కిల్ డిపార్ట్మెంట్ సంతోష్, ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ స్వాతి, ఈ ఛాంప్స్ కోఆర్డినేటర్ ఇందిర మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి ఎంవి రమణారెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్,మార్చి 4, ప్రభాతవార్త :

రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ఆవరణలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవి రమణారెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ 1983లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి, ఆ తర్వాత ఎన్టి రామారావుతో విభేదించి ఆ పార్టీని వీడి రా యలసీమ హక్కుల కోసం రాయలసీమ విమోచన సమితి అనే పార్టీ ని స్థాపించారన్నారు. ఎన్టిఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఎంవి రమణారెడ్డి పేదలకు వైద్యునిగా చికిత్స అందిస్తూనే ప్రముఖ రచయితగా, కార్మిక నాయకునిగా, న్యాయవాదిగా, చరిత్రకారునిగా, సామాజిక ఉద్యమ కారునిగా పనిచేసి ఎంతో మందికి సేవ చేసిన గొప్ప వ్యక్తిగా చరిత్రలో నిలిచారన్నారు. రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ రవిశంకర్ మాట్లాడుతూ డాక్టర్ ఎంవి రమణారెడ్డి ద్వారా 1984వ సంవత్సరంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీని స్థాపించిన ఆయన గొప్ప దార్శనికుడన్నారు. ఈ కళాశాల ద్వారా వేలాది మంది యువత వ్యాయామ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సీపీ అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూదన బాబు, కూరపాటి శ్రీనివాసుల రెడ్డి, ఆకేపాటి శంకర్ రెడ్డి, నరసింహారెడ్డి, రమణ పాల్గొన్నారు.



## శ్రీరామనవమి సందర్భంగా పూజలు..



సుండుపల్లె, ఏప్రిల్ 04,ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముడుంపాడు గ్రామం ఎన్ జే ఆర్ కాలనీ ఆరోగ్య పురంలో వెలిసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీరామనవమిని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకము పూల అలంకరణ అనంతరం మంత్రోచ్చారణ స్వామి వారికి నైవేద్యం సమర్పణ మహా హారతి ఇవ్వడం జరిగినది.తదుపరి ఆలయంలో ఉన్నటువంటి మహాగణపతి స్వామి వారికి ఆంజనేయస్వామి వారికి గరుడ స్వామి గారికి తులసి మాత అమ్మవారికి పూల అలంకరణ అనంతరం మంత్రోత్సరణ నైవేద్యం మహా హారతి ఇవ్వడం జరిగినది. మాజీ సర్పంచ్ డాక్టర్ నాయని. జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు భక్తులు స్వామి దర్శనం చేసుకొన్నారు. దర్శనం అనంతరం వారికి గోత్ర నామాల ఉచ్చరణ తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినది వచ్చిన భక్తులు అందరికీ తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినదని ఆలయ అర్చకుడు అమృనాయక్ తెలియజేసాడు.

## నేతన్నకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : ఇంచార్జ్ చమర్తి

సిద్దవటం ఏప్రిల్,4 ప్రభాతవార్త



నేతన్నకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని సంపద సృష్టించే కేంద్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు సిద్దవటం మండలంలోని మాధవరం, 1 గ్రామంలోని సచివాలయం, 2 ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ చేనేత కార్మికుల కుటుంబాలకు రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం ప్రతి చేనేత కార్మికునికి రక్షణ గోడగా ఉంటుందని చేనేత మగ్గాల కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడమే మా లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేనేతల కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నారని మాధవరం నందు సంపద సృష్టించే కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించాలని కడప జిల్లా కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారని చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్ కార్మికులకు 500 యూనిట్లును కూటమి ప్రభుత్వం అందించడం హర్షనీయమని సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చేనేత, శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు వనిత, రవి ప్రకాష్ రావు, రాష్ట్ర దూదేకుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు సిద్దవటం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు, నాగముని రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చెంచయ్య నాయుడు, టిడిపి సీనియర్ నేతలు, సామ శ్రీనివాసులు పుత్త బాబు, బోడి చర్ల శ్రీనివాసులు, ఐటీడీపీ అధ్యక్షులు హరి, సీనియర్ తెలుగుదేశం నాయకులు భవనాసి ఓబులయ్య ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి ఒంటిమిట్ట ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడుసిద్దవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రతినిధి పార్ల రాంప్రసాద్ చేనేత కార్మికులు ప్రజలు కూటమి నేతలు పాల్గొన్నారు.

## పెంచలకోనలో అన్న ప్రసాద వితరణ

రాజంపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

రాపూర్ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సమే త పెంచలకోనలో వందలాది మంది భక్తులకు శనివారం కాకతీయ సేవా స మాజం ప్రతినిధులు అన్నప్రసాద వితరణ చేశారు. కాకతీయ సేవా సమాజం. ప్రతి శనివారం పెంచలకోనలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు పరిశుభ్రమైన రుచికరమైన అన్ని రకాలతో కూడిన ఆహారాన్ని సీతాపెంచల నాయుడు , శివ కుమారి దంపతుల సహకారం తో అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో సేవాసమాజం అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు,కొల్లపనేని వెంకటేశ్వ ర్లు నాయుడు, పువ్వాడ రామసుబ్బయ్య నాయుడు,పెనిగలపాటి చంద్ర నా యుడు,రావూరి శ్రీనివాసులు నాయుడు,కొల్లపనేని శివాజీ నాయుడు, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులపై సమీక్ష

దువ్వూరు, మార్చి 04, ప్రభాతవార్త:

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవన్ లో శనివారం ఉపాధి హామీ పథకం పై ఎంపీడీవో సుబ్బారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో ఉపాధి హామీ పనుల్లో పురోగతి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి 23 గ్రామ పంచాయతీల్లో శ్రామికుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని, మండలంలో కొద్ది మంది శ్రామికులు మాత్రమే పనిచేస్తున్నారని ఈ సంఖ్యను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉపాధి హామీ పథకానికి ఏప్రిల్, మే, జూన్ నెలలు కీలకమని, ఈ 3 నెలల్లో ఎక్కువ పని దినాలు కల్పించవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. శ్రామికులకు అవగాహన కల్పించి ఉపాధి హామీ పనులకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి హరికృష్ణ, ఏపీఓ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అన్నం పరబ్రహ్మ స్వరూపం

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 04 ప్రభాతవార్త :

అన్నం పరబ్రహ్మ స్వరూపమని సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కాకా సుబ్రహ్మణ్యం యాదవ్ వారి సతీమణి శ్యామల అన్నారు, ఈ సందర్భంగా కాకా సుబ్రహ్మణ్యం యాదవ్ శనివారం బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీ ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో అనాథ వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు, వితరణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల చేతులమీదుగా నిర్వహించారు, అనంతరం ఆశ్రమం నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ సమాజంలోని నిస్సహాయులకు అండగా నిలిచి సరస్వతి విద్యా మందిరం యజమాని ఆదర్శంగా నిలిచారన్నారు. కేవలం భోజనమే కాకుండా, వారికి పోషక విలువలతో కూడిన పండ్లు, స్వీట్లు మరియు వివిధ తినుబండారాలను వితరణ చేశారు. ఆత్మీయంగా పలకరిస్తూ తమ చేతుల మీదుగా ఆహారాన్ని వడ్డించడం అక్కడ ఉన్న వారందరినీ కదిలించింది. సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యజమాని కాక సుబ్రహ్మణ్యం యాదవ్ మాట్లాడుతూ ఆసరా కోల్పోయి శేష జీవితాన్ని గడుపుతున్న వృద్ధులు, తమను పలకరించి కడుపు నిండా భోజనం పెట్టిన యాజమాన్యం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## రాజధానికి చట్టబద్ధత సరే మరి ఇప్పటికే చట్టంలో ఉన్న అంశాల మాటేమిటి ?

వేంపల్లె:ఏప్రిల్ 04 ప్రభాతవార్త

రాష్ట్ర రాజధాని అమరావతికి పార్లమెంటు చట్టం ద్వారా చట్టబద్ధత కల్పించడం హర్షణీయమైనప్పటికీ ఇప్పటికే చట్టంలో పొందుపరిచి 11 సంవత్సరాలు అయినా అమలుకాని అంశాల మాటేమిటి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సెక్షన్ 94 సబ్ సెక్షన్ 3 ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాజధానిలో రాజ్ భవన్,రాష్ట్ర సచివాలయం,హైకోర్టు, శాసనసభ, శాసనమండలి భవనాలు,ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారము రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. రాష్ట్ర విభజన జరిగిన 60 రోజు లోపల కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయాలని స్పష్టంగా పేర్కొనడం జరిగింది.11 సంవత్సరాలు అయినా ఇప్పటికీ ఏర్పాటు కాలేదు. విభజన చట్టంలో 13వ షెడ్యూల్డ్ ప్రకారము కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కావాలి . దుగరాజపట్నం వద్ద మేజర్ ఓడరేవు ఏర్పాటు కావాలి. కేంద్ర ప్రభుత్వంతో పోరాడి చట్ట ప్రకారము మన రాష్ట్రానికి రావాల్సిన పైన పేర్కొన్న అంశాలను సాధించాలని, వాటితో పాటు ఆంధ్రప్రదేశ్ కు సంజీవని లాంటి ప్రత్యేక హోదా సాధించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బ్రహ్మారెడ్డిని కలిసిన పలువురు



**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 04 ప్రభాతవార్త :**
బద్వేల్ పట్టణంలో ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలలో అధ్యక్షులుగా నియమితులైన దేవిరెడ్డి బ్రహ్మారెడ్డిని శనివారం బద్వేల్ పట్టణానికి చెందిన ఆవోపా సెక్రెటరీ సి.వి నాగేశ్వరరావు, దుంపల ఓబుల్ రెడ్డి, చంద్ర శేఖర్, వర్మ, ఇమ్మానుయేలు తోపాటు పలువురు మర్యాదపూర్వ కలిసి శాలువా పూలమాలతో సత్కరించి స్వీట్ బాక్స్ అందజేసి అభినందనలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలోని పెద మధ్య తరగతి ప్రజలకు అవసరమైన వారికి ఉచిత న్యాయ సలహాలు అందజేస్తూ కృషి చేయాలని వారు కోరారు

## టీటీడీ చైర్మన్ తొలగింపునకు డిమాండ్



**పులివెందుల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**
టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పులివెందులలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి, 101 టెంకాయలు కొట్టి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బి.ఆర్. నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలితో టీటీడీ పవిత్రత దెబ్బతింటోందని ఆరోపించారు. ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. టీటీడీ చైర్మన్ పదవి నుంచి బి.ఆర్. నాయుడును వెంటనే తొలగించి, టీటీడీ పవిత్రతను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**వీరపునాయునిపల్లి ఏప్రిల్04, ప్రబాతవార్త:**
మండలంలోని ఈ య రమల పల్లె గ్రామంలో శనివారం సాయంత్రం విద్యుత్ తీగలు తగిలి మహిళ మృతి చెందినది. శనివారం సాయంత్రంవి. యువవాణి (30)అనే మహిళ ఇనుప నిచ్చెన తీసుకొని వెళ్తుండగా విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాక్ గురై మృతి చెందింది వెంటనే కుటుంబ సభ్యులు వైద్యం కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించే మృతి చెందినట్లు తెలిపారు.

## మనరాజధాని అమరావతి



**సిద్ధవటం ఏప్రిల్ 14 ప్రభాతవార్త**
అమరావతి రాజధానికి పార్లమెంట్‌లో చట్టబద్ధత లభించడం రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచింది. మన రాజధాని అమరావతి మనందరి ఆత్మగౌరవం అనే భావంతో టక్కోలు లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. టక్కోలు మాదిగవాడ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్, ఇంచార్జి జగన్మోహన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. టక్కోలి హరిజనవాడ ప్రజలు సాయంత్రం దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. జై అమరావతి జై జై అమరావతి అనే నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి పాల్గొన్నారు.

## ఆనంద నిలయంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయంలో శనివారం క్షయ వ్యాధి (టిబి) నిర్ధారణ కోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 20 మందికి హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే ద్వారా పరీక్షలు నిర్వహించి, వ్యాధి ముందుగానే గుర్తించి చికిత్స ప్రారంభించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో 60 సంవత్సరాలు పైబడిన వారు, మధుమేహ రోగులు, తక్కువ బరువు కలిగిన వారు, గతంలో ధూమపానం, మద్యపానం చేసిన వారు, పోషకాహార లోపం ఉన్నవారికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి పర్యవేక్షకుడు నరసింహ ప్రసాద్, ల్యాబ్ సూపర్వైజర్ బ్రహ్మారెడ్డి, ఎస్టీఎస్ భారతి, టిబి హెచ్‌వి భవ్య, ఎఫ్‌సీ చంద్రమోహన్ పాల్గొన్నారు. రైజింగ్ సన్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షుడు పిడతల రవికుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరికి గాయాలు

**బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
మండల పరిధిలోని లింగాలదిన్నె పల్లె వద్ద రెండు ద్విచక్ర వాహనాలు శనివారం ఎదురెదురుగా ఢీకొనడంతో లింగాలదిన్నెపల్లికి చెందిన భోరెడ్డి లక్ష్మీ నరసయ్య కుమారుడు జయ నరసింహారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు బుల్లెట్ వాహనంలో బెంగళూరు నుండి శ్రీశైలం పోవుచుండగా, బి.మఠం మండలం, లింగాలదిన్నెపల్లె వద్ద ఈ ఘటన జరిగింది. తీవ్ర గాయాల పాలైన జయ నరసింహారెడ్డిని హుటాహుటిన 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించడం జరిగింది.



## పుంగనూరులో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుల పర్యటన



**మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త.**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యులు కె. వెంకట పద్మలత, ఉండవల్లి గాంధీ బాబు శనివారం పుంగనూరు మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కె. సుబ్రహ్మణ్యం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అడిషనల్ డైరెక్టర్ రవికుమార్‌లతో కలిసి వారు ఈ పర్యటనలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా తొలుత పట్టణంలోని ప్యాలెస్ కాంపౌండ్ నందు గల పురపాలిక మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఇటీవల ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో బల్లి పడిన ఘటనపై కమిషన్ సభ్యులు లోతుగా విచారణ చేపట్టారు. పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, వంట కార్మికులతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం నక్కబండలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను సందర్శించి, మెనూ అమలు, విద్యా సౌకర్యాలపై ఆరా తీశారు. అడవినాథనకుంటలోని ఏపీ మోడల్ స్కూల్, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో సేకరించిన అన్ని వివరాలను ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపుతామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నటరాజ రెడ్డి, రెడ్డన్న శెట్టి, ఐసీడీఎస్ అధికారి రాజేశ్వరి, తహసీల్దార్ రాము, ఆర్ఐ ఫణి కుమార్, సీఆర్‌పీలు శ్రీనివాసులు, అబ్దుల్లా లతీఫ్, నారాయణస్వామి, రఘు, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డులో ట్రాఫిక్ సమస్యను నివారించండి

### హమాలీ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.ఎ.మస్తాన్



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**
మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో ట్రాఫిక్ సమస్య లేకుండా తీసుకునే బాధ్యత హమాలీల మీద ఉందని హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.ఎ.మస్తాన్ తెలిపారు. శనివారం మార్కెట్‌యార్డులో హమాలీ వర్కర్స్ యూనియన్ టిఎన్‌టియూసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మార్కెట్‌యార్డులో లోడింగ్ జరిగేటప్పుడు వర్కర్స్ పనిసమయంలో మత్తు పదార్థాలను సేవించకుండా చూసుకునే బాధ్యత మేస్త్రీల మీద ఉందన్నారు. హమాలీ నిధి ఏర్పాటు చేసుకునే దానిమీద చర్చించడం జరిగిందన్నారు. హమాలీలు అందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. హమాలీలు అందరూ ఆరోగ్యవంతులుగా ఉంటే ఆ కుటుంబం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు రామయ్య, మహబూబ్‌బాషా, చలపతి, రసూల్, సుబ్బు, షామీర్. సుధాకర్, మురాషా తదితరులు పాల్గొన్నారు.

## వివక్ష లేని రోడ్డు విస్తరణ చేపట్టాలి

### మున్సిపల్ కమిషనర్‌కు బివైఎస్ వినతి



**మదనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**
పట్టణంలో ఆర్అండ్‌బి రోడ్లు విస్తరణ, ఆక్రమణల తొలగింపులో అధికారులు వివక్ష లేని రోడ్లు విస్తరణ చేపట్టాలని బివైఎస్ అధ్యక్షులు పునిత్‌కుమార్ తెలిపారు. శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మదనపల్లె రోజు రోజుకు అభివృద్ధి చెందుతోందని దీంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువుగా ఉందన్నారు. రోడ్లు విస్తరణ చేపట్టడం మంచి కార్యక్రమం అయినా ఈ క్రియలో మరికొందరిపై చర్యలు తీసుకోవడం అన్యాయం అన్నారు. ఆర్టీసి బస్టాండు సమీపంలో రోడ్డు పక్కన ఉన్న అక్రమ బంకులు, టి కొట్టుల వల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. చిత్తూరు బస్టాండు నుండి ఎండిఓ కార్యాలయం వరకు ఉన్న మార్గంలో ఆక్రమణల వల్ల ట్రాఫిక్ జామ్ అవుతోందన్నారు. వివక్ష లేకుండా ఆక్రమణలు తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతే లక్ష్యం

### యాదవసంఘం అధ్యక్షులు ఆనంద్



**మదనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఆపార్టీ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌యాదవ్ తెలిపారు. శనివారం కడపలోని వైకాపా జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంఎల్‌సి రమేష్‌యాదవ్‌లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పార్టీ బలోపేతానికి యాదవలందరిని సమీకరించి కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతమే కాకుండా సామాజిక వర్గాల సమీకరణ, రాబోయే రాజకీయ వ్యూహాలపై అధిష్టానం నేతలను చర్చిస్తానన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో వైకాపా గెలుపుకు కృషి చేస్తానన్నారు. తాను మదనపల్లెలో ప్రముఖ న్యాయవాధిగా ఉంటూ వైకాపా పార్టీ రాష్ట్ర లీగల్‌సెల్ జాయింట్ సెక్రటరీగా కూడా పనిచేస్తున్నానన్నారు.

## పర్యావరణ పరిరక్షణకోసం తమిళనాడువాసి సైకిల్ యాత్ర



**లక్కిరెడ్డిపల్లి: ఏప్రిల్ 04 ప్రభాతవార్త**
పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గాను తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన ముత్తుసెల్వన్ సైకిల్ యాత్ర సాగిస్తున్నారు. సైకిల్ యాత్రలో భాగంగా శనివారం ఆయన లక్కిరెడ్డిపల్లెకు చేరుకుని స్థానిక అధికారులతో కలిశారు. ఈ సందర్భంగా ముత్తుసెల్వన్ మాట్లాడుతూ కోటి మొక్కలు నాటించాలనే లక్ష్యంతోపాటు పర్యావరణాన్ని పరి రక్షించాలని ఉద్దేశంతో తాను ఐదేళ్ల క్రితం సైకిల్ యాత్ర ప్రారంభించానన్నారు. ఇప్పటివరకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో సైకిలా యాత్ర సాగించానని, త్వరలోనే ఇతర దేశాల్లో కూడా సైకిలాయాత్ర సాగించడానికి ప్రణాళికలు ఉన్నా యన్నారు. అనంతరం ముత్తు సెల్వన్ స్థానిక పోలీస్ అధికారులతో మర్యాదపూర్వకంగా కలిసి, తాను చేస్తున్న సైకిలాయాత్ర గురించి వివరించారు. ముత్తు సెల్వన్ను పలువురు అధికారులు, స్థానికులు ఆయనకు అభినందించారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున, మనోహర్ రెడ్డి, శివయ్య, అల్తాఫ్, సహదేవ, గంగాధర్, సుధీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని బలిజ వీధిలో కొలువైన శ్రీ కోదండరాముల వారి కళ్యాణోత్సవం

### పుష్ప పల్లకి పై పురవీధుల్లో ఊరేగిన స్వామివారు



**రామసముద్రం, ఏప్రిల్ 4 ప్రభాత వార్త**
రామసముద్రం మండల కేంద్రంలోని బలిజ వీధిలో ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా శ్రీసీతా రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్ల విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రతి సంవత్సరం కళ్యాణో త్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ, శనివారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, కైంకర్యాలు బందిలి శివ కుటుంబసభ్యులు, బందేలఆదేమ్మ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. బలిజ వీధిలో కొలువైన శ్రీ కోదండరామ స్వాములవారి ఆలయంలో 9రోజులు పాటు ఉత్సవాలు బలిజ వీధి పెద్దలు, వీధిప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాత్రి స్వామివారి కల్యాణోత్సవాన్ని పాలాబత్తుని సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులచే కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శాస్రోక్తంగా శ్రీ కోదండ రామ స్వామివారికి ఆగమికులు పార్థసారధి బటర్, కులశేఖర్ బటర్, అర్చకులు సత్యనారాయణస్వామి, అనిల్ స్వామి అర్చకుల బృందంచే వేద మంత్రాలతో, అశేష జనసమూహం మధ్య స్వామివారి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు .రాత్రి పలు రకాల పుష్పాలతో అలంకరించి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పుష్ప పల్లకి పై ఆశీణులు చేసి బానాసంచాలు, మేళతాళాలు, పిల్లనగ్రోవి, చెక్కభజనలు, మంగళ వాయిద్యాల మధ్య గ్రామోత్సవాన్ని కనువిందుగా నిర్వహించారు. స్వామివారికి మంగళహారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని తిలకించి పునీతులయ్యారు. బంధువులు, స్నేహితులు రాకతో బలిజ వీధి కళకలలాడింది . ఈ శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా ఆ ఆలయం వద్ద హోటల్ విజయ్ స్వామి, నారాయణ స్వామి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమంలో నయ్యండి డ్యాన్స్ లు, పిల్లనగ్రోవి, గెరిగే డ్యాన్స్ లు కోలాటాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈశ్రీరాములవారి ఉత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందో బస్త్ నిర్వహించారు.

## బైరాజుపల్లె గ్రామ పురవీధుల్లో ఊరేగిన శ్రీకోదండరాముడు

**రామసముద్రం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
రామసముద్రం మండలంలోని కాప్పల్లె గ్రామపంచాయతీ బైరాజుపల్లె శ్రీ కోదండ రామఉత్సవాలు భాగంగా గ్రామం లో శనివారం శ్రీ కోదండరామస్వామి వారు పుష్పపల్లకి పై ఊరేగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు గ్రామ ప్రజలు బెంగళూరు నుండి వివిధ రకాల పుష్పాలు తెప్పించి పల్లకిని ప్రత్యేకంగా అలంకరించి, పుష్పపల్లకి లో కొలువుదీర్చి పురవీధులలో డప్పువాయిద్యాలు భానసంచాలు, పిల్లనగ్రోవి నడుమ స్వామి వారు శ్రీ రామ నామస్మరణలతో ఊరేగింపు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి మంగళహారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి కాక బెంగళూరు, చెన్నై నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. పుష్పపల్లకిని తిలకించడానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమలు నిర్వహించారు. ఈవేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పుష్పపల్లకి ఊరేగింపు వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి పోలీస్ సిబ్బంది తో బందో బస్త్ నిర్వహించారు.



## బండలాగుడు పోటీలలో విజేతకు బహుమతి

### మొదటి బహుమతి 50వేల రూపాయలు

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత అది చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా శనివారం రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అలాగే బండలాగుడు పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో ప్రథమ బహుమతిగా ఈగ సుబ్బారెడ్డి, ఎల్ ఎస్ పి డ్యామ్ చైర్మన్ ఈగ వెంకట రమణారెడ్డి, సుమన్ రెడ్డిలు కలిపి రూ.50,116/లు అందించారు. ఈ బహుమతిని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి చేతులమీదుగా బండలాగుడు పోటీలలో పాల్గొని పదమ విజేతగా నిలిచిన వ్యక్తికి అందజేశారు. అలాగే రెండవ బహుమంతి రూ.40.116/ మేరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మూడవ బహుమతి 30,116లను మణ్యం రామిరెడ్డిలు అందించారు. బండలాగుడు పోటీలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు అక్కడికి చేరుకున్నారు.

## నకిలీ వస్తువుల పైన అవగాహన

**రాజుపాళెం, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**
మనం నిత్యం వాడే వస్తువులు కొనుగోలు విషయంలో నకిలీ వస్తువులను గుర్తించడం, స్టాండర్డ్ నిబంధనల ప్రకారం తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేయడం పైన గాదెగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు డివి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శనివారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారి ఆధ్వర్యంలో స్టాండర్డ్స్ క్లబ్ సమావేశం నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా స్టాండర్డ్స్ క్లబ్ సభ్యులు సుబ్రహ్మణ్యం, లక్ష్మయ్యలు మాట్లాడుతూ వినియోగదారులు పరిరక్షణ, నకిలీ వస్తువును గుర్తించడం, ఐఎస్ఐ మార్క్ వస్తువులను వినియోగించటం వాటి లాభనష్టాలు పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ విషయం పైన విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. విద్యార్థి దశ నుంచే నకిలీ వస్తువుల వినియోగం అరికట్టడం, భారతీయ ప్రమాణాల ప్రకారం తయారు చేయబడిన వస్తువులు గుర్తించడం ఎలాగని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ హుస్సేన్, బోగాది తదితరులు పాల్గొన్నారు.




## క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 6, ప్రభాత వార్త**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పూసలవాడ సచివాలయం నందు క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి శనివారం హ్యాండ్ హెల్డ్ ఎక్రేస్ ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగినది. 60 సంవత్సరములు పైబడిన వారికి, షుగర్ వ్యాధి కలిగిన వారికి, పొగ త్రాగే వారు మరియు పొగాకు నమిలేవారు, రెండు సంవత్సరాల క్రితం టీబీ వచ్చి నయమైన వారు, టీబీ వ్యాధిగ్రస్తుల ఇంటిలోని వారికి, బరువు తక్కువగా ఉన్న వారికి దాదాపు 60 మందికి పైగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి పర్యవేక్షకులు నరసింహ ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ వి.శివరామిరెడ్డి, ల్యాబ్ సూపర్వైజర్ బ్రహ్మారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఎస్ టి ఎస్ భారతి, టిబి హెచ్ వి లక్ష్మీదేవి, ఏ ఎన్ ఎం సత్యనారాయణమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిటిడి బోర్డు ఛైర్మెన్‌ను పదవి నుంచి తొలగించాలి

### వైకాపా నాయకులు డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**
తిరుమల-తిరుపతి బోర్డు ఛైర్మెన్ బిఆర్.నాయుడును ఆ పదవి నుంచి తక్షణం తొలగించాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం వైకాపా నాయకులతో కలసి ఆయన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అవెన్యూరోడ్డులోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాసలీలల బిఆర్.నాయుడును పదవినుంచి తొలగించాలన్నారు. హిందూ భక్తుల విశ్వాసం, నమ్మకంపై కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందన్నారు. ప్రత్యేక విచారణ జరిపి ఛైర్మెన్ పదవి నుంచి ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆధ్యాత్మిక కేంద్రంలో ఇలాంటి వ్యక్తి ఛైర్మెన్‌గా ఉండడం దురదృష్టకరమన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పైన భక్తి, నమ్మకం ఉంటే ఛైర్మెన్ పదవి నుంచి ఆయనను తొలగించాలన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మెన్ మనూజారెడ్డి, నాయకులు శ్రీదర్‌రెడ్డి, వివిఎస్.రెడ్డి, మయూరి రఘునాథ్‌రెడ్డి, మస్తాన్, ఆవుల మల్లికార్జున, ప్రసాద్, శారదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరసింహాస్వామి ఆలయంలో వైభవంగా స్వాతి నక్షత్ర పూజలు

**మదనపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**
పట్టణ సమీపంలోని అనపగుట్ట వద్ద ఉన్న శ్రీవారినగర్‌లోని శ్రీ అభయ లక్ష్మి నరసింహాస్వామి ఆలయం నందు స్వస్తి శ్రీ పరాభావ నామ సంవత్సర చైత్ర బహుళ విదియ శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా వైభవంగా పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్ స్వామి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఆలయం నందు స్వామివారికి, అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ఎస్సీ కాలనీ వాసులకు రోడ్లతో కష్టాలు

జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ పరిశీలన.



**తొండూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**
స్థానిక తొండూరు మండలంలోని తొండూరు, మల్లెల గ్రామాల మీదుగా వెళుతున్న నేషనల్ హైవే ఎస్సీ కాలనీ వాసులకు శాపంగా మారుతున్నది ఎందుకనగా కాలనీలో తమ ఇండ్ల కంటే ఎక్కువ ఎత్తులో డ్రైనేజీ కాలువలు కరెంట్ లైన్లు వెళుతున్నందున కాలనీవాసులు లబోదిబోమని పాపోతున్నారు నేషనల్ హైవే వారు తమ గోడును విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదనతో శనివారం రోజున జాయింట్ కలెక్టర్ , ఆర్డీవో పరిశీలనకు వచ్చినప్పుడు వారికి తమ యొక్క సమస్యలను విన్నవించడం జరిగింది. ఈ హైవే ద్వారా తమ ఇల్లు కిందికి ఉండటంతో వర్షపు నీరు దుమ్ము దులితో చాలా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు హైవే వారు తమ సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్‌కు ఆర్డీవోకు వినతి పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీవాసులు అందరూ కలిసికట్టుగా వచ్చారు.

## స్వాతి నక్షత్ర అభిషేక పూజా కార్యక్రమాలు

**గోపవరం. ఏప్రిల్. 4. ప్రభాతవార్త.**



బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు చైత్ర మాసం ప్రారంభంతో మూడవ శనివారం స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు గంధం,కుంకుమ, విభూది, తులసి, పలు రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి వచ్చిన భక్తులకు అమ్మ వారి గంధం ఇచ్చి,స్వాతి నక్షత్రం కంకణం,తాంబూలం అందించి అన్నదాన ప్రసాద కైంకర్యం నిర్వహించారు,స్వామి వారి జన్మ స్వాతి నక్షత్రం రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన ఋణ విముక్తి కలుగుతుందని ప్రగాఢ నమ్మకం అని వేద పండితులు తెలియజేశారు, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కుటుంబ సభ్యులు,ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న అన్నదానం



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు పట్టణంలో గత నాలుగేళ్లుగా ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం కొనసాగుతున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని హనుమాన్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది దాకా పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పాల్గొన్నవారు మాట్లాడుతూ ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఎంతోమంది నిరుపేదలకు పాదచారులకు నిరాశ్రయులకు భోజన వసతి కల్పిస్తున్న చల్లా రాజగోపాల్ యాదవ్ అభినందనీయులని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా భగవంతుడు ఆయన శక్తి ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ నల్లం రవిశంకర్ ప్రసాద్ బంగి శివ యేసునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

**రాజంపేట, ఏప్రిల్4 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణం కొలిమి వీధిలోని సీతారాముల ఆలయంలో శనివారం సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి చుట్టుపక్కల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ పురోహితుడు మధు, వేద పండితుడు సత్య ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణ మధ్య, శాస్త్రోక్తంగా సీతారాముల కల్యాణాన్ని అర్చక స్వాములు జైశ్రీరామ్ నినాదాల మధ్య భక్తి భావంతో నిర్వహించారు. కళ్యాణం అనంతరం ముత్యాల తలంబ్రాల వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఆ తర్వాత భక్తులు కళ్యాణోత్సవానికి చదివింపులు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో సీతారామ లక్ష్మణ మూర్తులను బంగారు, వెండి ఆభరణాలతో అలంకరించారు. కళ్యాణోత్సవా నికి ముత్యాల తలంబ్రాలను ఓ శివారెడ్డి దంపతులు, కోసూరు సురేంద్రబాబు దంపతులు అన్నదానానికి కల్యాణ మహోత్సవానికి సహాయం అందించారు. కళ్యాణం మహోత్సవం తర్వాత భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. సీతారాముల కళ్యాణం కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు డొంక సూరి, నాగరాజు, హరి, శ్రీను, వార్డు కౌన్సిలర్ సనిశెట్టి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం మహోత్సవం

**సుండుపల్లి, ఏప్రిల్ 04,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని చెన్నంశెట్టిపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చెన్నం శెట్టిపల్లి గ్రామానికి చెందిన జిగిలి శివకుమార్ జయలక్ష్మి, చెన్నంశెట్టి నాగరాజ సుధ దంపతులు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆగ్రామానికి చెందిన భక్తులందరూ ఈ వేడుకలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### అన్నమాచార్య యూనివర్సిటీ విద్యార్థు

# స్మార్ట్ బందోబస్త్ మానిటరింగ్ సిస్టమ్

అనంతపురం జిల్లా పోలీస్ హ్యాకథాన్‌లో ప్రథమ స్థానం

**రాజంపేట, ఏప్రిల్4 ప్రభాతవార్త**
అనంతపురం జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన హ్యాకథాన్‌లో రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయం విద్యార్థులు మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం మూడవ సంవత్సరం విద్యార్థులు పి. కిరణ్, ఎం. జగదీశ్వర్ రెడ్డి, కె. భవిత, వి. హర్షిత తమ ప్రతిభను చాటుతూ హ్యాకథాన్‌లో ప్రథమ స్థానాన్ని సాధించి విశ్వవిద్యాలయానికి కీర్తి తెచ్చారు. అనంతపురం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఇన్ఫ్యూ ఎక్స్ ఏఐ స్టార్టప్ సంస్థ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో మార్చి 28 మరియు 29 తేదీలలో ఈ హ్యాకథాన్ నిర్వహించారు. ఈ పోటీ మొదటి దశ ఆన్‌లైన్‌లో నిర్వహించగా ఇందులో పాల్గొన్న సుమారు 300 జట్లలో, విద్యార్థులు తమ ప్రోటోటైప్‌కు సంబంధించిన టెస్ట్ కేసును విజయవంతంగా నిర్మించి సమర్పించారు. ఈ దశలో కేవలం 40 జట్లను మాత్రమే ఎంపిక చేయగా, వాటిలో అన్నమాచార్య విశ్వవిద్యాలయం విద్యార్థులు మొదటి జట్టుగా ఎంపిక కావడం విశేషం. ఈ 40 జట్లను అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించారు. అక్కడ నిర్వహించిన ఫైనల్ రౌండ్‌లో, నిర్వాహకులు అందించిన 5 యూజ్ కేసులలో "స్మార్ట్ బందోబస్త్ మానిటరింగ్ సిస్టమ్" అనే యూజ్ కేస్‌ను ఎంపిక చేసుకుని, విద్యార్థులు సమర్థవంతమైన ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేశారు. విద్యార్థుల వినూత్న ఆలోచన, సాంకేతిక నైపుణ్యం, సమగ్ర ప్రదర్శనతో జడ్జీలను ఆకట్టుకుని ప్రథమ బహుమతిని సాధించారు. ఈ విజేతలకు అనంతపురం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పి. జగదీశ్, ఐపీఎస్ అధికారి వి. అశ్విన్, ఇన్ఫ్యూ ఎక్స్ ఏ ఐ స్టార్టప్ సంస్థ వ్యవస్థాపకుడు సంస్థ వ్యవస్థాపకుడు




ప్రథమ బహుమతి అనుకుంటున్న అన్నమాచార్య విద్యార్థులు

కె. యశ్వంత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, మెమెంటోతో పాటు 5,000 నగదు బహుమతిని అందజేశారు. అదేవిధంగా, విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్న్‌షిప్ అవకాశాన్ని కూడా కల్పించారు. ముఖ్యంగా, విద్యార్థులు రూపొందించిన ఈ ప్రోటోటైప్‌ను భవిష్యత్తులో వాస్తవ వినియోగంలోకి తీసుకురావాలని నిర్వాహకులు నిర్ణయించడం గమనార్హం. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి, ఈ ప్రాజెక్టుకు మార్గదర్శనం చేసిన విభాగాధిపతి డాక్టర్ ఎన్. పెంచలయ్య ని, ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థుల ఈ విజయంతో విశ్వవిద్యాలయం ప్రతిష్ట మరింత పెరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమరావతి చట్టబద్ధతపై ఏపీఎన్జీవో అసోసియేషన్ హర్షం

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 4 ప్రభాతవార్త:**
రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధ గుర్తింపు లభించడంతో గర్వకారణమని ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రొద్దుటూరు అధ్యక్షుడు రామ సుబ్బయ్య యాదవ్ తెలిపారు. శనివారం స్థానిక ఎన్జీవోహాంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జెఏసి చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ కృషితో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బకాయలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 7,000 కోట్లకు పైగా బకాయిల విడుదలకు ఆమోదం తెలపడం ఉద్యోగులకు ఎంతో ఊరటనిచ్చే సానుకూల చర్య అని వివరించారు. బకాయిలు విడతల వారీగా చెల్లిస్తున్నప్పటికీ, వాటి విడుదల వేగవంతం కావాలని ఉద్యోగులు ఆశిస్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ఉద్యోగులు మరియు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ చెల్లింపుల కోసం మొత్తం రూ. 7,059 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు. ఈ మొత్తంలో రూ. 1,847.83 కోట్లు, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ రూ. 3,411.03 కోట్లు, గ్రాట్యుటీ బకాయిలు రూ. 1,800 కోట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ రూ. 223.47 కోట్లు, పోలీసు సిబ్బందికి అదనపు సరెండర్ లీవ్ చెల్లింపులు ఉన్నాయని తెలిపారు. అలాగే, జి పి ఎఫ్ కింద రూ. 1,847.83 కోట్లు, అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్ ఇప్పటికే విడుదల చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం,




పెండింగ్ ఆర్థిక అంశాల పరిష్కారానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ పురోగతి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నిరంతర కృషి మరియు రాష్ట్ర ప్రభుత్వ సానుకూల దృక్పథం ఫలితమని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కులు మరియు సంక్షేమం కోసం అసోసియేషన్ ఎప్పటికీ కట్టుబడి పనిచేస్తుందని, అలాగే, పి.ఆర్.సి కమిటీ నియామకం, సరెండర్ లీవ్‌కు సంబంధించిన బిల్లులు సహా ఇతర పెండింగ్ బిల్లుల త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమములో సెక్రటరీ ఇ.ప్రమీల, కోశాధికారి సి.సదాశివయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ జె. అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కేవీ. నాగార్జున, బి.ఎ.వరప్రసాద్, జెఏసి కన్వీనర్ ఓంకార్, డిఇసి మెంబర్ నరసింహ మరియు పెన్షనర్స్ పాల్గొన్నారు.

# 40 మంది యువత బిజెపిలో చేరిక



బీజేపీ పార్టీలో చేరిన బండి.ప్రదీప్ కుమార్ రెడ్డి



నూతన పార్టీ కార్యాలయంను పరిశీలిస్తున్న దృశ్యం

**పులివెందుల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**
మున్సిపల్ పరిధిలోని స్థానిక చిన్నన్న రూముల వీధిలో నివాసం ఉంటున్న విజయ డైరీ ఏజెన్సీ యజమాని బండి ప్రదీప్ రెడ్డి మరియు మణిదీప్ తమ నలభై మంది సహచరు లతో భారతీయ జనతా పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పట్ల వీరు ఆకర్షితులై తమ 40 మంది అనుచరులతో భారతీయ జనతా పార్టీల చేరటం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడు తూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఇబ్బంది కలిగించే వారికి ఎవరికైనా తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు

**పులివెందులలో బిజెపి కార్యాలయం ప్రారంభం..**
పులివెందుల పట్టణంలోని శ్రీరామ హాల్ రోడ్డు పుష్పగిరి స్కూల్ ఎదురుగా బిజెపి అసెంబ్లీ కార్యాలయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి తో కలిసి ప్రారంభించడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటే విధంగా కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం వర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీ మార్కెట్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్, కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, గజ్జల రామకృష్ణారెడ్డి, పులివెందుల అసెంబ్లీ మాజీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ శ్రీరాములు రాజశేఖర్ ,విజయలక్ష్మి లక్ష్మయ్య, వాజ్పాయ్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### అమరావతికి దక్కిన చట్టబద్ధత

## చరిత్రలో ఒక మైలురాయి

రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
రాష్ట్ర శాశ్వత రాజధానిగా పార్లమెంటులో అమరావతికి దక్కిన చట్టబద్ధత ఆంధ్రుల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక పదవ వార్డులో తెలుగుదేశం పార్టీ గెలుపు మేరకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతికి నీరాజనాలు పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత కల్పించడంలో సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర ప్రజలకు చారిత్రాత్మక విజయమని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో మహిళా నేతలు నల్లబోతుల పావని మాజీ కౌన్సిలర్ చెన్నయ్య మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వా లక్ష్యం:రవీంద్రారెడ్డి

**పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్ 4 ప్రభాత వార్త :**
కాసినాయన మండలం గంగనపల్లి గ్రామంలో శనివారం పట్టా దార్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పాల్గొని రెవెన్యూ అధికారులతో కలిసి 99 మంది లబ్ధిదారులకు రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాసుపుస్తకాలపై ఉన్న రాజకీయ నాయకుల చిత్రాలు తొలగించి ప్రస్తుతం అధికారిక రాజముద్ర కలిగిన పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, లక్కిరెడ్డి రామ లక్ష్మమ్మ,అల్ల ప్రకాష్,పిరావాలి, వెంకటరామిరెడ్డి, జయమ్మ, పెద్ద కొండారెడ్డి, పోలిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## గుర్తు తెలియని వృద్ధుడు ఆత్మహత్య...

**ముద్దనూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :**
ముద్దనూరు కొండాపురం స్థానిక ఎల్లం కాంపొండ్ రైల్వే రహదారి సమీపంలోని రెండవ బ్రిడ్జి దగ్గర చెట్టుకు లుంగీతో ఉరివేసుకొని మృతి చెందాడని స్థానికులు శనివారం సీఐ నగేష్ బాబుకు తెలపగా ఘటన స్థలానికి వెళ్లి పరిశీ లించి. సీఐ తెలిపిన వివరాల మేరకు మృతుడికి(65) ఉంటాయ ని రెండు రో జుల ముందు ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించి మృతుని దగ్గర ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో ఇతని వివరాలు ఎవరికైనా తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందివ్వాలని కోరారు. సీఐ నెంబర్ కు 9121100614 సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## డాక్టర్ ఎంవిఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం



**ప్రొద్దుటూరు అర్బన్,మార్చి 4, ప్రభాతవార్త**
రాయలసీమ వ్యాయామ విద్యా కళాశాల కరస్పాండెంట్ మల్లెల ఉమా, ఎంవిఆర్ కుమారుడు మల్లెల మురళీధర్ రెడ్డి శనివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవి. రమణారెడ్డి 83వ జయంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని రాయలసీమ వ్యాయామ విద్యా కళాశాలలోని ఆయన విగ్రహానికి వారు కళాశాల సిబ్బంది తో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ ఎంవి రమణారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఆయన ఆశీర్వాదంతో కళాశాల అభివృద్ధి తో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఎంవిఆర్ జయంతి వేడుకలలో భాగంగా గత 2 రోజుల నుండి కళాశాలలో రక్త వర్గ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా శనివారం సురక్ష బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని, ఈ శిబిరానికి కళాశాల సిబ్బంది, విద్యార్థుల నుండి వస్తున్న స్పందన అనూహ్యమన్నారు. భవిష్యత్తులో కూడా తామంతా ఎంవిఆర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రవిశంకర్ మాట్లాడుతూ 1984వ సంవత్సరంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎంవి రమణారెడ్డి రాయలసీమ వ్యాయామ విద్యా కళాశాల ఏర్పాటు చేసి ఆయనకు విద్య పట్ల వున్న మక్కువ ను, దార్శనికతను చాటి చెప్పారన్నారు. ఆయన కళాశాల స్థాపించిన స్ఫూర్తిని కొనసాగిస్తామని వివరించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఉమాదేవి, సిబ్బంది, విద్యార్థులు రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నడమల గంగాధర రెడ్డి, తదితర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వాహన దారులు లైసెన్స్ కలిగి ఉండాలి



**వేంపల్లె:ఏప్రిల్ 04 ప్రభాతవార్త**
వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. శనివారం పులివెందుల రోడ్డు నందు గల ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు, లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం సీఐ వాహనదారులకు పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు. వాహనాల వెంట రికార్డులు తప్పని సరిగా ఉంచుకోవాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు కిరణ్, విష్ణు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆది చెన్నకేశవ స్వామి తిరుణాల ఉత్సవాలు



**బద్వేలు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**
చెన్నంపల్లి గ్రామంలో శ్రీ ఆది చెన్నకేశవ స్వామి తిరుణాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగాయి ఇందులో భాగంగా శనివారం. నిర్వహించిన రథోత్సవం విజయవంతంగా పూర్తయ్యింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం వివిధ రకాల పోటీ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి యువనేత రితేష్ కుమార్ రెడ్డిలు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న , ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ పంగ చెన్న కృష్ణరెడ్డి, బి కోడూరు సొసైటీ అధ్యక్షుడు గోడి భాస్కర్ రెడ్డి, సనపరెడ్డి మనోహర్ రెడ్డి, ఎల్ఎస్పీ చైర్మన్ రమణారెడ్డి, ఏపీఆర్డీసీ డైరెక్టర్ రంతు, పోరుమామిళ్ల టౌన్ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, బద్వేల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బిజీ వేముల రామచంద్ర రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సిఐ రమణారెడ్డి

**మైదుకూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**
వనిపెంట రోడ్డులో సిఐ రమణారెడ్డి చలివేంద్రం ప్రారంభించారు. బండలు, సెంట్రింగ్ వస్తువులు వ్యాపారం చేస్తున్న మాచనూరు సుబ్బారావు గత పది సంవత్సరాల నుండి వేసవిలో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండడంవల్ల అనేక గ్రామాల ప్రజలు మైదుకూరు పట్టణానికి రావడం ఇంటికి వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ప్రతి సంవత్సరం పాదాచార్యులకు ప్రజలకు, శ్రామికులకు మినరల్ ఫ్రిడ్జ్ ఏర్పాటు చేసి వేసవికాలం పూర్తయ్యే వరకు ప్రతిరోజు వాటర్ అందిస్తూ అందరి మన్నులు పొందుతున్న సుబ్బారావును సిఐ రమణారెడ్డి అభినందించారు. అనంతరం సిఐ రమణారెడ్డిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూరగాయలు వ్యాపారం మాధవ, సుబ్బరాయుడు (శంభు లింగం), శివ, సురేష్, నరేష్ పాల్గొన్నారు.

